జోహార్ బాబాసాహెబ్

● జిల్లావ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ● నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

మేళ్లచెర్వు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మఠంపల్లి : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు

కోదాడ టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషాలక్ష్మీనారాయణ

భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పలువురు నాయకులు, ప్రజాప్రతిధులు, అధికారులు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

సూర్యాపేట రూరల్ : మండలంలోని సోలిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి.భిక్షం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, బీఆర్ఎస్ నాయకులు ఈదుల యాదగిరి, మాలి అనంతరెడ్డి, నర్ర పరమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్, డిసెంబర్ 6 : అతి పెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించి ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ జీడి.భిక్షం, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుద్దేటి యల్లయ్య, రాష్ట్ర సీనియర్ నాయకుడు చింతలపాటి చిన్న శ్రీరాములు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లో ఆయన విగ్రహానికి బుధవారం వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పట్టణంలో నిర్మిస్తున్న బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌కు పట్టణానికి చెందిన మారపంగ గురుమూర్తి తన కుమారుడు వెంకటరమణ జ్ఞాపకార్థం రూ.1,00,116 విరాళం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చితం వినయ్‌బాబు, నాయకులు పుట్టల మల్లేశ్, దైద వెంకన్న, తాటిపాముల నవీన్, బోడ శ్రీరాములు, వలపట్ల దయానంద్, వేల్పుల సుధాకర్, గార కనకయ్య, దైవ శ్రీను, నందిపాటి భాస్కర్, మిద్దె శ్రవణ్‌కుమార్, చందుపట్ల సురేశ్ పాల్గొన్నారు. అదేవిధంగా మాల మహానాడు నాయకులు స్థానిక రైతు బజార్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హుస్సేన్, నాయకులు ఏడిండ్ల అశోక్, బోయిళ్ల అఖిల్, గోపన్న, నర్సయ్య పాల్గొన్నారు. అదేవిధంగా బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మేళ్లచెర్వు / మఠంపల్లి / గరిడేపల్లి / పాలకవీడు : మేళ్లచెర్వు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆయన విగ్రహానికి పలువురు నాయకులు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మఠంపల్లి మండల కేంద్రంలోని హరిజన వాడ వాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరిడేపల్లి మండల కేంద్రంలో జై భీమ్ ఎస్సీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్‌రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలకవీడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోదాడ రూరల్ / మునగాల /మోతె : పట్టణంలోని మజీద్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునగాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోతె మండల కేంద్రంలో పల్లెల పరివర్తన సొసైటీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నడిగూడెం/ చిలుకూరు /తిరుమలగిరి /తుంగతుర్తి : అంబేద్కర్ ఆశయాలు సాధించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. బుధవారం ఆమె మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. చిలుకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ స్నేహలత పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల వెంకటేశ్, కొండగడుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

తిరుమలగిరి : మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ స్నేహలత

అర్వపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి క్రాంతి, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మోత్కూరు : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డిఫెన్స్ వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు గుమిడెల్లి పరుశురాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోదాడటౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వరపర్తి శిరీషాలక్ష్మీనారాయణ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కోదాడ రూరల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

గరిడేపల్లి : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి

మునగాల : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోతె : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, నాయకులు

చిలుకూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు

తుంగతుర్తి : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : నాగారం గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న క్రాంతి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

మద్దిరాల : గోరెంట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మోత్కూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిఫెన్స్ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరుశురాములు

సూర్యాపేట రూరల్ : సోలిపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొడ్రాయిబజార్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ జీడి.భిక్షం, ఎమ్మార్పీఎస్ నాయకులు

అర్వపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు